## ముగిసిన కాశీ విశ్వేశ్వర ఉత్సవాలు



చౌటకూరులో పాచి బండ్ల ఊరేగింపు దృశ్యం

**చౌటకూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో పురాతనమైన శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ అలయ ఉత్సవాలు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించి మంగళ వారం ఘనంగా ముగించారు. ఉత్సవాల ముగింపు రోజైన మంగళవారం అగ్ని గండాలు తొక్కుట, గోపాల కాల్వలు, పాచిబండ్ల ఊరేగింపు, రథము తిరిగి వచ్చుట లాంటి కార్యక్రమాలు నేత్ర పర్వంగా నిర్వహించారు. బుధవారం లంకా దహనం, ఆల యానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాల పంపిణి కార్యక్రమం నిర్వహించనున్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**గజ్వేల్, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నాయాదవ్, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, గుండు లక్ష్మణ్‌లు పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ మున్సిపల్‌లోని ప్రజ్ఞాపూర్‌లో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ఆదేశాల మేరకు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇప్పటికే పలు పథకాలను అమలు చేస్తుండగా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ డాక్టర్ వాహిద్, మైనార్టీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు సమీర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొనమైన పావని, శివులు, అతాఉల్లాబేగ్, మహిళా నాయకురాలు ఊడెం సారిక, నాయకులు జహీర్, పంజాల రాజుగౌడ్, నాగరాజు, పాండే స్వామి, సొక్కం సురేష్, రఫీ, జంగం గణేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సన్న బియ్యం పంపిణీ చేస్తున్న పూజల హరికృష్ణ

## పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

సిఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం అద్బుత మని.. ఉచిత సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందని.. పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీచేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. జిల్లా కేంద్రంలోని 10,14,34,43వ వార్డులలో మంగళవారం రేషన్ కార్డుల లబ్దిదారులకు డిఎస్‌ఓ తనూజతో కలిసి సన్న బియ్యం పంపిణీచేసి మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి త్వరలో రేషన్ కార్డులు అందించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ సర్కారు ప్రజలకు ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేస్తూ ముందుకు సాగుతుందని, ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వంగరి నాగరాజు,బొమ్మల యాదగిరి, అలకుంట మహేందర్, ఎల్లం యాదవ్, కలీం, సతీష్, గయాజుద్దీన్, వహాబ్, అజ్మాత్, రాకేష్, రాజిరెడ్డి, రజిని, సాంబమూర్తి పాల్గొన్నారు.

**37వ వార్డులో..**

సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 37వ వార్డులో కౌన్సిలర్ సాకి బాల్‌లక్ష్మిఅనంద్ సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించి లబ్దిదారులకు అంద చేశారు. సన్న బియ్యం పంపిణీతో పేదల ఇళ్లల్లో పండుగ రోజు వస్తుందన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, యాదగిరి, నవీన్, దాసు, శేఖర్ తది తరులు పాల్గొన్నారు.

**ముర్షద్‌గడ్డలో...**

సిద్దిపేట పట్టణంలోని ముర్షద్‌గడ్డ, ఖాదర్‌పురలో రాష్ట్ర మైనార్టీ నాయకులు వహీద్‌ఖాన్ మంగళ వారం ఉచిత సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి లబ్దిదారులకు పంపిణీ చేశారు. రేషన్ కార్డులోని ప్రతి సభ్యునికి 6 కిలలో సన్న బియ్యం ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డీసీసీ నాయకులు ముస్తాక్ మున్నా, యూత్ కాంగ్రెస్ నాయకులు బబ్బు, షబాజ్‌ఖాన్ పాల్గొన్నారు.

**బెజ్జంకి మండలంలో...**



దేవక్కపల్లిలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

**బెజ్జంకి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభు త్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్నబియ్యం పథకాన్ని మండల పరిధిలోని దేవక్కపల్లిలో మంగళ వారం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించి లబ్దిదారులకు స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ముఖ్యఉద్దేశం సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే నన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ పులి కృష్ణ, ఎఎంసి వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ నాయకులు ఒగ్గు దామోదర్,ముక్కిస రత్నాకర్‌రెడ్డి, సంతోష్, నర్సయ్య, సంజీవరెడ్డి, రేషన్ డీలర్లు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

### బాధితుడికి పరామర్శ

**కోహెడ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సముద్రాల గ్రామానికి చెందిన గీత కార్మికుడు ఇటీవల తాటి చెట్టు మీది నుంచి పడి గాయాలైన బాధితున్ని బిఆర్ఎస్ పార్టీ బీసీసెల్ మండల అధ్యక్షులు గోపగోని సుభాష్‌గౌడ్, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం, బిఎస్పీ పార్టీ పక్షాన మంగళవారం పరామర్శించి ఆర్యోగ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పచ్చిమట్ల రవీందర్‌గౌడ్,బిఆర్ఎస్ నాయకులు వింజపల్లి మాజీ సర్పంచ్ అనంతరాములు, ఎనగందుల శంకర్, మంద మల్లేశం తదితరులు ఉన్నారు.

### కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

**గుమ్మడిదల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా నల్లవల్లి ప్యారా నగర్‌లో ఏర్పాటు చేస్తున్న డంపు యార్డుకు వ్యతిరేకంగా గుమ్మడిదలలో 56వ రోజు రిలే నిరాహారదీక్షలు కొనసాగాయి. రిలే నిరాహార దీక్షలో అనంతారం ముదిరాజ్ సంఘం ప్రతినిధులు పాల్గొని సంఘీభావం తెలిపారు. దీక్షకు మద్దతుగా ముదిరాజ్ సంఘం ప్రతినిధులు రూ. 5 వేలు అందించారు.కార్యక్రమంలో చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, మాజీ సర్పంచిలు నరసింహారెడ్డి, శ్రీనివాస్, దోమడుగు బాల్‌రెడ్డి, రైతు అధ్యక్షులు అమ్మగారి సదానందరెడ్డి, దేవేందర్‌రెడ్డి, మద్దుల బాల్‌రెడ్డి, జగ్గారెడ్డి, బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఆంజనేయులు, చంద్రారెడ్డి, భిక్షపతిరెడ్డి, అయూబ్, జయ పాల్‌రెడ్డి, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు పరికిబండ సాదయ్య, తలారి యాదయ్య, తలారి భాస్కర్, జింక గోపాల్, జింక కిష్టయ్య, జింక ఈశ్వ రయ్య, జింక మల్లయ్య, జింక నారాయణ, బొంతపల్లి వీరభద్ర హమాలి యూనియన్ సభ్యులు, జేఏసీ నాయకులు పాల్గొన్నారు.



రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ముదిరాజ్ సంఘం ప్రతినిధులు

## ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలు ఆపం

**ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన బాద్యత అధికారులదే**

**రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్ రూలర్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలు ఆపమని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం మండలంలోని పోతారం ఎస్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరితో కలసి ప్రారంభించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. సిద్దిపేట జిల్లాలోనే మొదటి కొనుగోలు కేంద్రాన్ని హుస్నాబాద్ మండలంలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.గతంలో ఈ ప్రాంతంలో ఆసాములు కొంత మంది దళారులు వారి వద్ద నుండి ధాన్యం కొనుగోళు చేసి డబ్బులు ఇవ్వలేరని తన వద్దకు వచ్చారని ఇలాంటి సమస్య నియోజకవర్గంలో పునరావృతం కావద్దన్నారు.ప్రతీ రైతు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోళు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించి మద్దతు ధరను పొందాలని,మధ్య దళారులను నమ్మి మోసపోవద్దన్నారు.వడ్ల తూకం విషయంలో ఎక్కడకూడా అదనంగా తూకం వేయకూడదని,అలాంటి జరిగితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమైందని ఫేజ్1, ఫేజ్2లలో ఇండ్లు లేనివారికే ఇండ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇక గౌరవెల్లి విషయానికి వస్తే త్వరలోనే ప్రాజెక్టు పనులు పూర్తి చేసి



సన్నబియ్యం పంపిణీ చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ మనుచౌదరి

మొట్ట రైతాంగానికి సాగునీరు అందిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి,మార్కెట్ కమిటీ చైర్మెన్ కంది తిరుపతిరెడ్డి,సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

**ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం**

ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వం లక్ష్యం అని రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.మంగళవారం పట్టణంలోని బుడగంగాల కాలనీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ మనుచౌధరితో కలసి ప్రారంభించారు. రాష్ట్రంలో 17వేల 263 చౌకధరల దుఖానాలలో 2లక్షల 91వేలకు పైగా ఉన్న రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి, ఆర్డీవో రాంమూర్తి,తహసీల్ధార్ రవిందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్,మార్కెట్ కమిటి చైర్మెన్ తిరుపతిరెడ్డి,సింగిల్‌విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ బంక చందుతో పాటు తదితరులు ఉన్నారు.

## 27న వరంగల్‌లో బిఆర్ఎస్ భారీ బహిరంగ సభ

**వరంగల్ ముఖ్య నేతలతో కెసిఆర్ సమీక్ష సమావేశం**

**మర్కుక్, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త):**

ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ వేడుకలను వరంగల్ జిల్లాలో నిర్వహించేందుకుగానూ మంగళవారం మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు వ్యవసాయ క్షేత్రంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్ ముఖ్య నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సిఎం కెసిఆర్ రజతోత్సవ సభకు సంబంధించి పలు సూచనలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని, రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ దిశగా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ నేతలు సైనికుల్లా పార్టీ కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలతో ఎన్నో అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, వాటన్నింటినీ అమలు చేసే వరకు ప్రజా క్షేత్రంలో ప్రజాప్రతినిధులు ఎండగట్టాలని పిలుపునిచ్చారు.



వరంగల్ ఉమ్మడి జిల్లా నేతలతో సమీక్షిస్తున్న మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్

సమీక్ష సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, పెద్ది సుదర్శన్‌రెడ్డి, రవీందర్‌రావు, గండ్ర వెంకట రమణారెడ్డి, గండ్ర జ్యోతి, వినయ్‌భాస్కర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, నరేంద్ర, మాలోతు కవిత, రాజ్య సభ సభ్యులు సంతోష్‌రావు, వరంగల్ ఉమ్మడి జిల్లా ముఖ్య నేతలు పాల్గొన్నారు.

### డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని తొలగిస్తే ఊరుకోం

**సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** నంగునూర్ మండల పరిధిలోని ముండ్రాయిలో 16 యేండ్ల క్రితం ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అవిలయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిద్దిపేట నుంచి ముండ్రాయి మీదుగా ఎల్కతుర్తి వరకు కొనసాగుతున్న హై వే రోడ్డు విస్తరణ నిర్మాణ పనుల్లో భాగంగా రోడ్డు పక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని పూర్తిగా తొలగించే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. 5 గ్రామాలకు కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించకుండా అక్కడ ఒక సర్కిల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విగ్రహాన్ని తొలగించాలని చేస్తున్న కుటిల ప్రయత్నాలు మానుకోవాలని హెచ్చరించారు. ప్రజాయుద్దనౌక గద్దర్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి.ఎల్.యాదగిరి మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాన్ని తొలగిస్తే కులాలు, మతాలు,రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. జాతీయ రహదారి విస్తరణ పేరుతో విగ్రహాన్ని మారిస్తే అందుకు స్థానిక రాజకీయ నాయకులు మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. సమావేశంలో అంబేద్కర్ సంఘం ప్రతినిధులు రమేష్, మరియన్న, సంజీవ్, బాపురావు, మల్లేష్, బాలరాజ, యాదగిరి, రాంబాబు, రాజు, బాల్‌రాజు, మహేష్, ప్రసాద్, రాజేష్ తదతరులు పాల్గొన్నారు.

### ఢిల్లీలో మహాధర్నాకు బయలుదేరిన విశ్వబ్రాహ్మణులు

**నర్సాపూర్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్‌వద్ద ఏప్రిల్ 2న జరిగే బీసీల 42 శాతం ఇవ్వాలని డిమాండ్‌తో నిర్వహిస్తున్న మహాధర్నాకు నర్సాపూర్ నుండి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నాయకులు బయలుదేరి వెళ్లారు. అఖిలభారత విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథంచారి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా నర్సాపూర్ విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ జిల్లా ఉపాధ్యక్షుడు వడ్ల బిక్షపతి చారి, రాష్ట్ర నాయకులు కమ్మరి వెంకటేష్ చారి, బిఎస్ఎన్ఎల్ టెలికాం సభ్యులు కమ్మరి వెంకటేశం చారి, నర్సాపూర్ పట్టణ అధ్యక్షుడు వడ్ల నరేందర్‌చారి, పట్టణ ప్రధాన కార్య దర్శి వడ్ల ప్రవీన్‌చారి, నాయకులు అంజయ్యచారి, సదానందంచారి, సతీష్ చారి, కుమార్‌చారి నర్సాపూర్ నుండి ఢిల్లీకి బయలుదేరి వెళ్లడం జరిగింది.

### మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం


**నిజాంపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన అతికం స్వామిగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కంఠారెడ్డి తిరుపతి రెడ్డికి తెలపగా వారి కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు మహ్మద్‌గౌస్, నాయకులు జెల్ల దుబ్బరాజుగౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు యాదగిరి, అంజాగౌడ్, పర్శాగౌడ్, రాజు, ఫిరోజ్, శంకర్, బాలరాజు, రాజాగౌడ్, రామాగౌడ్, కర్రె బాలయ్య, స్వామి, చంద్రగౌడ్, కేశాల లక్ష్మణ్, యాదగిరి పాల్గొన్నారు.

## సెంట్రల్ వర్సిటీ భూముల అమ్మకాన్ని ఆపాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్యం**

**నారాయణఖేడ్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:**

ప్రభుత్వ అక్రమ అరెస్టులను ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్యం అన్నారు. బుధవారం మాణిక్యం మాట్లాడుతూ విద్యార్థులపై, యూనియన్ నాయకులపై పోలీసుల నిర్బంధాన్ని సిపిఎం నారాయణఖేడ్ ఏరియా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల రక్షణ కోసం సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా అరెస్టులు చేయడం సరైంది కాదన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని విరమించుకోవాలన్నారు. అలాగే విద్యార్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాన్ని ఆపాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని, ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వం ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరి



మాట్లాడుతున్న మాణిక్యం

స్తున్నదని అన్నారు.యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని, ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ నాయకత్వంలో కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి నిన్న పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని, ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలందాటి తూర్పు క్యాంపస్ స్థలంలో చదునుచేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్న విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్‌స్టేషన్లల్లో నిర్బంధించారని, పైగా మరో సారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం,అప్రజాస్వామికమని, దీనిని అందరూ ఖండించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నారాయణఖేడ్ ఏరియా కార్యదర్శి రమేష్, సతీష్, మైపాల్, కోటారి నర్సింలు, గణపతి, శివరాజ్, నర్సింలు, అంజయ్య, బాలప్ప, ప్రశాంత్ ఉన్నారు.



కోహీర్‌లో పోలీసుఠాణాలో రికార్డులు పరిశీలిస్తున్న ఎస్‌పి పరితోష్‌పంకజ్

## రాష్ట్ర సరిహద్దుల్లో నిఘా కట్టుదిట్టం చేయాలి

**-సంగారెడ్డి జిల్లా ఎస్‌పి పరితోష్ పంకజ్**

**జహీరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** రాష్ట్ర సరిహద్దుల నుంచి ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయాలని సంగారెడ్డి జిల్లా ఎస్‌పి పరితోష్ పంకజ్ సూచించారు. మంగళవారం పట్టణ, రూరల్ పోలీసు ఠాణాలతో పాటు కోహీర్ పోలీసు ఠాణాలను ఎస్‌పి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఆన్‌లైన్ బెట్టింగ్, బెట్టింగ్ యాప్,సైబర్ నేరాలపై తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయాలని సూచించారు. సరిహద్దు ప్రాంతాల్లో, ప్రధాన కూడళ్లవద్ద సిసి కెమెరాల ఏర్పాటుకు కృషిచేయాలన్నారు. ప్రతిరోజు వాహనాలను తనిఖీ చేస్తూ ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించి సైన్ బోర్డులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసు కోవాలన్నారు. హిస్టరీషీటర్లు, సంఘ విద్రోహ శక్తులు, అల్లరి మూకలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి, సిఐ శివలింగం, ఎస్ఐలు పాల్గొన్నారు.

**పోలీసు ఠాణాను సందర్శించిన ఎస్‌పి...**

**జహీరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** జిల్లా ఎస్‌పిగా పారితోష్ పంకజ్ బాధ్యతలు స్వీకరించాక మొదటిమారు జహీరాబాద్ పట్టణ, రూరల్ పోలీసు ఠాణాలతోపాటు నియోజకవర్గంలోని కోహీర్‌లోని పోలీసుస్టేషన్‌లను మంగళ వారం సందర్శించి పరిశీలించారు. ఈ సంద ర్భంగా డిఎస్‌పికార్యాలయంలో జహీరాబాద్ డివిజన్‌లోని ఆయా పోలీసు ఠాణాలకు సంబంధించిన వివరాలను డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఆయా పోలీసు ఠాణాలలో సిఐ శివలింగం, పట్టణ ఎస్ఐ ఎం కాశీనాథ్, రూరల్ ఎస్సై వరప్రసాద్, కోహీర్ ఎస్ఐ సతీష్, పోలీసు సిబ్బంది ఉన్నారు.



వివరాలను వెల్లడిస్తునననసిఐ విద్యాసాగర్

## అంతర్ రాష్ట్ర దొంగ అరెస్టు

**సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** అంతర్ రాష్ట్ర దొంగను అరెస్టు చేసి రూ.30 వేల నగదు, మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం శాలిపేటకు చెందిన గుర్రం అఖిల్ అలియాస్ తాడిశెట్టి మణికంఠ(32) చెడు వ్యసనాలకు బానిసై దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. పొన్నాల వైజంక్షన్‌వద్ద గౌరిశంకర్ తరుణి వైన్స్‌లో గత నెల 29న దొంగతనం జరిగినట్లు బాధితులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పరిశోధన నప్రారంభించినట్లు తెలిపారు. నిందితుడు పొన్నాల వైజంక్షన్ నుంచి హైదారాబాద్ వెళ్లడానికి సోమవారం సాయంత్రం అనుమాన స్పదంగా తిరుగుతుండగా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా వైన్స్‌లో దొంగతనం చేసినట్లు అంగీకరించారని తెలిపారు. వైన్స్ నుంచి ఎత్తుకెళ్లిన నగదు రూ.30 వేలతో పాటు మద్యం సీసాలు, రేకుల షెడ్‌ను విప్పడానికి వినియోగించే సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దీంతో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. గతంలో నిందితులు ఎపితో పాటు తెలంగాణలోని సికింద్రాబాద్, మేడ్చల్‌లో పలు దొంగతనాలకు పాల్పడి జైలుకు వెళ్లివచ్చినట్లు తెలిపారు. పోలీసు సిబ్బంది చంద్రయ్య, బాబు, శ్రీనివాస్, సెంట్రల్ క్రైం స్టేషన్ సిబ్బంది యాదగిరి, ప్రవీణ్, శివ, నగేష్ ప్రత్యేకబృందంగా ఏర్పడి నిందితున్ని అరెస్టు చేసినట్లు వివరించారు.


## ఆగని ఇసుక అక్రమ రవాణా

**జెసిబి, టిప్పర్ స్వాధీనం చేసుకున్న టాస్క్‌ఫోర్స్**

**బెజ్జంకి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** మండలంలో ఇసుక అక్రమ రవాణా రోజు రోజుకు జోరుగా సాగుతూ కాసుల పంట పండిస్తుంది. ప్రభుత్వానికి ప్రధాన వనరుగా ఉన్న ఇసుకను అక్రమ రవాణాదారుల చెర నుంచి ఇసుకను కాపాడడంలో రెవెన్యూ, పోలీసు అధికారులు విఫలమవుతున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. రెండు మూడు రోజులుగా మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో గల మోయతుమ్మెద వాగు నుంచి ప్రభుత్వ పనుల పేరుతో ఇసుకను రవాణా చేస్తూ బెజ్జంకి క్రాసింగ్,గుగ్గిళ్ల గ్రామాల్లో గల నిర్మానుష్య ప్రాంతాల్లో పట్ట పగలే పదుల సంఖ్యలో ఇసుకను నిల్వ చేస్తూ రాత్రి సయయాల్లో పట్టణాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్న అధికార యంత్రాంగం మాత్రం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినబడుతున్నాయి. కాగా ఇసుక అక్రమ రవాణాపై సమాచారం అందించిన పగలు వాహనాలను, డంపులను పట్టుకోవడం రాత్రికి రాత్రే వేలం పాటలు నిర్వహించి అదే మాఫియా దారులకు కట్టబెట్టడం జరుగుతుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

**జెసిబి, టిప్పర్ వాహనాన్ని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు**

సోమవారం అర్ధరాత్రి సమయంలో గుగ్గిళ్ల గ్రామ శివారులో అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను తరలిస్తున్న లారీ. జెసిబిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకొని స్థానిక పోలీసులకు అప్పచెప్పారు. జిల్లా కేంద్రం నుంచి టాస్క్‌ఫోర్స్ పోలీసులు మండలంలో జరుగుతున్న అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతుంటే స్థానికంగా ఉన్న పోలీసులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



ఇసుక డంపులు



రేషన్‌షాపులో సన్న బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న సర్దార్‌ఖాన్

## గజ్వేల్ రేషన్‌షాపులో సన్నబియ్యం పంపిణీ

**గజ్వేల్, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త):** సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీమేరకు రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్ మంగళవారం పలు రేషన్ షాపులలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా పేదల, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఊడెం సారిక శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు డాక్టర్ వాహిద్, కరుణాకర్‌రెడ్డి, జంగం రమేష్‌గౌడ్, మైనార్టీ నాయకుడు అజ్గర్, దప్పు గణేష్, సత్యం, అరుణ్, శ్రావణ్‌కుమార్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఈదుగాని శివులు, దయ్యాల యాదగిరి, కృష్ణారెడ్డి, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

**అక్కన్నపేట మండలంలో...**

**అక్కన్నపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంఅని జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి అన్నారు. మంగళవారం మండలంలోని చౌటపల్లి, రామవరం సేవాలాల్ మహారాజ్ తండాలతోపాటు పలుగ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పార్టీ మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్యతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 24 రేషన్‌షాపులు ఉండగా ప్రతీ షాపులో ఈనెల నుండే ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనంతరెడ్డి, నాయకులు పులికాశి రమేష్, పోశెట్టి, కుక్కల సంపత్, మంద సంపత్, వెంకటరాజ్యంతో పాటు తదితరులు ఉన్నారు.

**చిన్నకోడూరు మండలంలో...**



అనంతసాగర్‌లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తున్న తహశీల్దార్

**చిన్నకోడూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అనంత సాగర్‌లో మంగళవారం తహశీల్దార్ హరికిరణ్‌కుమార్ రేషన్ దుకాణంలో ఉచిత సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించి లబ్దిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిక్కుడు అనిల్‌కుమార్, మెట్ల అజయ్, సంపత్, గంగ సరిత పర్శరాములు, చామకూర విజయలింగం, వివిధ పార్టీల నాయకులు చందు, రాజేష్‌గౌడ్, వేణు, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే చండ్లాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు హరిబాబు సన్న బియ్యం పథకం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మణ్, పాపమ్మ, స్వరూప, భూపతి, శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్‌రెడ్డి, వెంకట్, డీలర్ కాసర్ల రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే చిన్నకోడూరు మండల కేంద్రంలో పార్టీ నాయకులు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి లబ్దిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పర్శరాం, రాజేష్, ప్రశాంత్, గుండు వెంకట్, జయంత్, ప్రశాంత్, వినోద్, చంద్, శ్రీకాంత్, అనిల్, ఎల్లయ్య పాల్గొన్నారు.

**నంగునూర్‌లో...**



నంగునూర్‌లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభిస్తున్న యాదగిరి

నంగునూర్ మండల కేంద్రంలో టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మంగళవారం రేషన్‌దుకాణంలో ఉచిత సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్తయ్య, యాదగిరి, కనకయ్య, రాజేష్, కనకయ్య, తిరుపతి పాల్గొన్నారు.

**బల్వంతాపూర్‌లో...**



సన్నబియ్యం పంపిణీ చేస్తున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

**దుబ్బాక ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** దుబ్బాక మండలం బల్వంతపూర్ గ్రామంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం మంగళవారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ చరిత్ర లో విప్లవాత్మక నిర్ణయం చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం అని అన్నారు. పేద ప్రజలకు ఇచ్చిన మాటాకు కట్టుబడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంగ రవి, పిఎస్‌సిఎస్ వైస్ చెర్మన్ కాల్వా నరేష్, జిల్లా అధ్యక్షుడు అనంత శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు అకుల భరత్, మండల పార్టీ ఉప అధ్యక్షుడు కడాదూరి నరేందర్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆర్మీ ఉద్యోగం సాధించిన యువకులకు సన్మానం

**బెజ్జంకి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రేగులపల్లి గ్రామానికి చెందిన యువకులు కె.ఆరవింద్, బూర రాఘవేంద్రప్రసాద్ ఆర్మీ ఉద్యోగం సాధించిన సందర్భంగా మాజీసర్పంచ్ జెల్ల ఐలయ్యయాదవ్, మాజీ ఎంపిటిసి దుంబాల మహేందర్‌రెడ్డి మంగళవారం శాలువాలతో ఘనంగా సత్కారిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత చెడు మార్గంలో కాకుండా ఒక లక్ష్యం ఏర్పరచుకొని ఆ లక్ష్యసాధన వైపు అడుగులు వేయాలన్నారు.



ఆర్మీ ఉద్యోగం సాధించిన యువకులను సన్మానిస్తున్న దృశ్యం

### కార్పొరేటీకరణకు, మతోన్మాదానికి వ్యతిరేకంగా

# సిఐటియు రాజీలేని పోరాటాలు

**ఆర్థిక, సామాజిక పోరాటాలే సిఐటియుకు నిజమైన బలం -సిఐటియు విస్తృత సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు అజ్జమర్రి మల్లేశం**

**మెదక్ అర్బన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** కార్పొరేటీరణ, మతోన్మాదానికి వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో ఆర్థిక, సామాజిక పోరాటాలే సిఐటియుకు నిజమైన బలమని సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు అజ్జమర్రి మల్లేశం అన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలోని కేవలం కిషన్ భవన్ లో సిఐటియు జిల్లా విస్తృత సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెట్టుబడిదారుల లాభాల కోసం కార్మిక వర్గాన్ని కులం, మతం, ప్రాంతం, జాతి, భాష, లింగం లాంటి అంశాలను ముందుకు తెచ్చి వారి ఐక్యతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విచ్చినం చేస్తున్నాయని ఆరోపించారు. సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా సిఐటియు నిజమైన పోరాటాలు నిర్వహిస్తున్నదని, అందుకు ఏప్రిల్ నెలను సామాజిక మహాత్ముల నెలగా అభివర్ణించారు. అందుకోసం సిఐటియు ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 నుంచి 14 వరకు సామాజిక న్యాయం క్యాంపియన్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. శ్రామికవర్గాన్ని ఐక్యం చేసేందుకు సిఐటియు పూనుకుందన్నారు. పని ప్రదేశాల్లో చాప కింద నీరులా ఉన్న కుల అసమానతలను తొలగించేందుకు, ఓపికతో వారిలో చైతన్యాన్ని పెంపొందిస్తామన్నారు. పెట్టుబడిదారులకు లాభాల పంట పండిస్తూ, సామ, దాన, భేద దండోపాయాలతో కార్మిక వర్గాన్ని పాలకవర్గాలు అణచివేస్తున్నాయని మండి పడ్డారు. రాజ్యాంగ రక్షణ, రిజర్వేషన్ల పరిరక్షణ, ప్రభుత్వ సంస్థలు కాపాడుకోవడం, ప్రజాస్వామ్యం, లౌకిక తత్వం, సామాజిక న్యాయం, మతసామరస్యం, ఫెడరలిజం వంటి రాజ్యాంగంలోని మూల స్తంభాల రక్షణ కోసం కార్మిక వర్గం నిరంతరం పోరాడాల్సిన బాధ్యత పెరిగిందన్నారు. నేటికీ అనేకచోట్ల పని ప్రదేశాల్లో భోజనశాలలో, హోటల్లో రెండు గ్లాసుల పద్ధతి, గుడిలోకి దళితులను రానివ్వకపోవడం లాంటి కుల వివక్షత, అంటరానితనం నేటికి ఈ ఆధునిక యుగంలోనూ కొనసాగుతున్నా, పాలక వర్గాలు కులవివక్ష, మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులు చైతన్యాన్ని ప్రదర్శిస్తే భౌతిక దాడులకు పాల్పడడం నిత్యకృత్యమయ్యాయని, సమాజంలో కుల దురాహంకార హత్యాల పరంపరకొనసాగుతూనే ఉందని ఆయన అగ్రహం వ్యక్తం చేశారు. దీంతో గ్రామాలలో గ్రామాభివృద్ధి కమిటీల పేరుతో దళితులపై సాంఘిక బహిష్కరణలు చోటు చేసుకుంటున్నాయని, వీటికి వ్యతిరేకంగా జరిగిన అన్ని పోరాటాల్లో కార్మిక వర్గం అగ్ర భాగాన నిలబడుతుందన్నారు. ప్రమోషన్లలో, రిజర్వేషన్ల అమలులో జరుగుతున్న లోపం వల్ల దళితులకు పదోన్నతులు దక్కడం లేదని, దళితుల ఉద్యోగుల యెడల రిజర్వేషన్ కేటగిరి అంటూ చిన్నచూపు చూస్తున్నారన్నారు. పట్టణ ప్రాంతాల్లో దళిత ఉద్యోగ కార్మికులకు ఇల్లు అద్దెకు ఇవ్వకపోవడం శోషనియమన్నారు. పాఠశాలలో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే అగ్రవర్ణ విద్యార్థులు తినకపోవడం లాంటి ఘటనలు జరుగుతున్న ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూస్తున్నాయి తప్ప, కుల పెత్తందారులపై కఠిన చర్యలు తీసుకోకపోగా, వారికి అండగా ఉండే ప్రయత్నం చేస్తూ, దళితులను అణచివేస్తున్నారన్నారు. ఈ నెల 10న భారత మహిళా కార్మిక నేత కామ్రేడ్ విమల రణదివే జయంతి, ఈ నెల 11న అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు, మహిళ ఉద్ధరణ హక్కుల కోసం కృషి చేసిన జ్యోతిరావు పూలే జయంతి, 14న రాజ్యాంగ నిర్మాత, అంటరానితనం, బానిసత్వంపై పదునైన ఆయుధాన్ని ఎక్కుపెట్టిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతులు కావడం విశేషమన్నారు. వీరి ఉద్యమ స్ఫూర్తితో ఆర్థిక, సామాజిక ఉద్యమాలను ఉధృతం చేసే లక్ష్యంతో, కుల దురహంకార, మతోన్మాద, రాజ్యాంగ విరుద్ధమైన, కార్పోటీకరణ, ప్రైవేటీకరణ పేరుతో కార్మిక వర్గాన్ని అణచివేస్తున్న పాలకవర్గాలపై కార్మికుల్ని ఐక్యం చేసేందుకు ఈ నెల 6 నుంచి 14 వరకు సామాజిక న్యాయ క్యాంపియన్‌ను సిఐటియు నిర్వహిస్తుందన్నారు. ఈ క్యాంపియన్‌లో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగరాజు, బాలామణి, నర్సమ్మ, సంతోష్, వివిధ రంగాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అజ్జమర్రి మల్లేశం

### అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లుగా

## కాంగ్రెస్ ప్రభుత్వా పనితీరు : బిజెపి మండల అధ్యక్షులు రమేష్

**కోహెడ, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు ఉందని మండల బిజెపి అధ్యక్షులు జాలిగం రమేష్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రధాని మోడీ ఆరేళ్ల నుంచ పేద ప్రజలకు ఉచితంగా ఇస్తున్న బియ్యం కాకుండా కాంగ్రెస్ సర్కారు ఇచ్చే సన్న బియ్యం సెపరేట్‌గా అందిస్తున్నారో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. గత బిఆర్‌ఎస్ సర్కారు హయాంలో కెసిఆర్ సైతం బియ్యం తామే ఇస్తున్నామని గొప్పలు చెప్పుకున్న ప్రజలు నమ్మలేదని ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు సైతం అదే బాటలో నడుస్తూ గొప్పలు చెప్పుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్ర సర్కారుకు దక్కాల్సిన గౌరవం దక్కకుండా కాంగ్రెస్ సర్కారు ప్రయత్నిస్తుందన్నారు. ప్రతి రేషన్ దుకాణంలో ప్రధాని మోడీ ఫోటో పెట్టాలని డిమాండ్ చేశారు.

### అత్యాచారం యత్నం కేసు తీర్పుపై

## సుప్రీంకోర్టు స్టే హర్షనీయం : విజన్ ఎన్జీవో డైరెక్టర్ కైలాస్

**రామాయంపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** పదకొండేళ్ల బాలికను తాకరాని చోట పట్టుకోవడం ఆమె పైజామా లాగడం, ఆమెను కల్వర్టు కిందకు లాగడం అత్యాచార ప్రయత్నం కాదని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన వివాదస్పద తీర్పుపై, భారత సుప్రీంకోర్టు బుధవారం స్టే విధించింది. ఈ నిర్ణయం పిల్లల హక్కు పరిరక్షణకు ఒక ముఖ్యమైన అడుగని, విజన్ రూరల్ డెవల్మమెంట్ సొసైటీ డైరెక్టర్ వంగరి కైలాస్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చి తీర్పును సవాలు చేస్తూ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ దాఖలు చేసిన ప్రత్యేకమైన 5 పిటిషన్‌లను సుప్రీంకోర్టు అంగీకరించిందని, బాధితురాలికి ప్రాతినిధ్యం వహించడానికి అనుమతి ఇవ్వడం స్వాగతించదగ్గ విషయం అన్నారు. పేద బాల బాధితురాలికి ఈ సుదీర్ఘ కాలం విచారణతో, తీవ్రమైన అన్యాయం జరిగిందని న్యాయస్థానం గుర్తించందని తెలిపారు.

## లయన్స్ క్లబ్ రామాయంపేట అధ్యక్షుడిగా దేమె యాదగిరి

### సభ్యుల సహకారంతో మూడోసారి ఎన్నిక

**రామాయంపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** లయన్స్‌క్లబ్ ఆఫ్ రామాయంపేట 2025-26 సంవత్సరానికిగాను అధ్యక్షుడిగా మూడవసారి పట్టణానికి చెందిన యువకుడు, ఉత్సాహవంతుడు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అయిన దేమె యాదగిరిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా తిరుపతి(నిజాంపేట), కోశాధికారిగా జిపి స్వామి(నిజాంపేట)లను సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ టివిపి చారి సమక్షంలో స్థానిక మెహెర్ సాయి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమంలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన దేమె యాదగిరి మాట్లాడుతూ క్లబ్ సభ్యుల సహకారంతో రానున్న రోజుల్లో లయన్స్ క్లబ్ సేవలను విస్తృతపరిచి, గ్రామాలలో చక్కటి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. తమను ఎన్నుకున్నందుకు రీజియన్ చైర్మెన్ సంజయ్‌గుప్తా, జోన్ చైర్‌పర్సన్ సుఖేందర్, ఏరియా కో ఆర్డినేటర్ రాజశేఖర్ రెడ్డి, డీసీలు లక్ష్మణ్‌యాదవ్, కైలాసం, దారం రమేష్‌లకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**సిపిఐ మండల కార్యాదర్శి శ్రీనివాస్**

**మొయినాబాద్, ఏప్రిల్ 1ప్రభాతవార్త:** అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు, ప్రజాపాలన ప్రభుత్వం అంటే ఇదేనా, విద్యాలయాలు అంటే దేవాలయాలతో సమానం అలాంటి హెచ్‌సియూ యూనివర్సిటీలోని 400 ఏకరాల భూమిని అక్రమంగా విద్యాలయాలకు కాకుండా కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలను చేశారు, యూనివర్సిటి భూములను కార్పొరేట్ కెంపెనిలకు ఇవ్వద్దోని ప్రశ్నిస్తున్న విద్యార్ధుల పై ఉక్కుపాదం మోపుతున్నారు, పోలీసులతో ఇంత దౌర్జన్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైకరిని తీవ్రంగా కండించారు, సంవత్సరన్నర కాలంలో కాంగ్రెస్ పాలకులు విద్యార్ధి వెతిరేక విధానా లను అవలంభిస్తున్నారు, ప్రతిష్టాత్మకంగా హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను బలవంతంగా గుంజుకోవడం అంటేనే నిరుపేద విద్యార్ధులకు విధ్యను దూరం చేయడానికి కాంగ్రెస్‌పార్టీ కంకణం కట్టుకుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేసిఆర్ విద్యార్ధి వెతిరేక విధానాలను ఎన్నో చేశారని, విద్యార్ధులు, నిరుద్యోగుల పట్ల నిరంకుశపాలనను చేయడంతో విద్యార్ధులంతా ఏకమై గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించారని కేసిఆర్ బాటలోనే కాంగ్రెస్, రేవంత్ రెడ్డి వెళ్తున్నారని అన్నారు, విద్యార్ధులు చదువుకోవడానికి ఉన్న యూనిర్సిటిలను పేద విద్యార్ధులు దైవంగా భావిస్తారని ముఖ్యమంత్రి మెద్దు నిద్రలో పాలన చేస్తున్నారన్నారు, భూముల అమ్మకాన్ని వెనక్కు తీసుకోవాలని శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్ధుల పై పోలీసు బలగాలు ద్వారా దాడి చేయించడం వారిని భయబ్రాంతులకు గూరిచేయడం హైయమైన చర్యని అన్నారు, దానికితోడు సెంట్రల్ యూనివర్సిటి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం రాష్ట్ర ప్రభుత్వానికి కొమ్ముకాయడమే అన్నారు, పర్యావరణాన్ని, జీవ వైవిధ్యాన్ని దెబ్బతీస్తున్న ప్రభుత్వ చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు, విద్యార్ధులతో చర్చించి ఏదైనా నిర్ణయం తీసుకోవాలని కాని అక్రమ అరెస్టులపైన నిర్బాందాల పైన దృష్టి ప్టెడం సరికాదన్నారు, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల మీద దృష్టి పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానం

**షాబాద్, ఏప్రిల్ 01 ప్రభాతవార్త:** కోరికలు తీర్చే కొంగు బంగారం కొమరబండ శ్రీబుగ్గరామేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్రెడ్డిలకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చేవెళ్ల వెంకటయ్య, వైస్ చైర్మన్ మాదవరెడ్డి, సభ్యులు సత్యనారాయణ పాల్గొన్నారు.



ఆర్టీఏ సభ్యుడు డా॥ సూర్యచంద్రవర్మను సన్మానిస్తున్న చక్రధర్‌గౌడ్

## ఆర్టీఏ సభ్యుడు సూర్యచంద్రవర్మకు ఘన సత్కారం

**సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తను, నాయకున్ని పార్టీ అధిష్టానం తప్పకుండా గుర్తిస్తుందని ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు గాదగోని చక్రధర్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం ఇటీవల నూతనంగా రీజినల్ టాన్స్‌ఫోర్టు అథారిటీ (ఆర్టీఏ) సభ్యునిగా నియామకమైన డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మను ఆయన శాలువాతో ఘనంగా సత్కారించారు. సిఎం రేవంత్‌రెడ్డి సర్కారు పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని ప్రతి ఒక్కరూ అండగా నిలువాలన్నారు. కాంగ్రెస్ సర్కార్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి భరోసా సిఎంఆర్ఎఫ్ : ఎమ్మెల్యే

**నర్సాపూర్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ భరోసానిస్తుందని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబ్బాద్ లోని మాదాపూర్ ఆమె నివాసంలో సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసిలను ఎమ్మెల్యే సునీతారెడ్డి బాధితులకు అందజేశారు. ఈ మేరకు నర్సాపూర్ పట్టణానికి చెందిన బాధితులు భూషణం కుటుంబ సభ్యులకు నర్సాపూర్ పట్టణ బల్దియా మాజీ ఉపాధ్యక్షులు నహీమొద్దీన్ సహకారంతో రెండు లక్షల ఎల్ఓసి పత్రాన్ని భూషణంకు, అదేవిధంగా శివంపేట మండల కేంద్రంలోని కట్టెల నాగమణి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇందుకుగాను ఆమెకు ఆపరేషన్ నిమిత్తం మంజూరైన ఒక లక్ష ఎల్ఓసి పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సునీతా రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు సీఎంఆర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వారికి ఎటువంటి అనారోగ్యం కలిగిన వైద్యం చేయించుకోవడానికి ముఖ్యమంత్రి సహాయనిధి భరోసానిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నర్సాపూర్ పట్టణ బల్దియా మాజీ ఉపాధ్యక్షులు నహీమొద్దీన్ తో పాటు శివ్వంపేట మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా, మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య**

**షాద్‌నగర్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** సెంట్రల్ యూనివర్సిటీ భూముల విక్రయాన్ని అడ్డుకోవడం సమంజసమేనని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య, మరోనాయకుడు కక్కునూరి వెంకటేష్‌గుప్తా అన్నారు. బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఉద్యమం చేస్తామన్న భయంతో షాద్‌నగర్‌లో ముందస్తు అరెస్టులు చేయడం సమంజసం కాదన్నారు. సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమిని అమ్మకానికి పెట్టడాన్ని బీజేపీ వ్యతిరేకిస్తుందని, ఇలా ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, కాంగ్రెస్‌ప్రభుత్వం అసమర్థ పరిపాలన వల్ల రాష్ట్రం అప్పుల పాలు అవుతుందని, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయలేని అసమర్థ ప్రభుత్వం అని, భూముల విక్రయాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేఖిస్తుందని అన్నారు. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఐక్య విద్యార్థి సంఘాల నిరసన హెచ్‌సీయూ పరిధిలోని 400 ఎకరాల భూమిని ప్రభుత్వం అక్రమంగా విక్రయిస్తోందని ఆరోపిస్తూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఆర్ట్స్ కళాశాల ముందు నిరసన కార్యక్రమం చేపట్టినట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. నిరసనలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గ్యార క్రాంతి కుమార్, నరేష్, వంశీవర్ధన్‌రెడ్డి, చైతన్య పాల్గొన్నట్లు తెలిపారు.

**కార్పొరేట్ల కోసమే ఈ ప్రభుత్వం పనిచేస్తుంది**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కార్పోరేట్లకు అప్పజెప్పడానికి పథకాన్ని రూపొందించారని, అందులో భాగంగానే వర్సిటీలో నిరంకుశ, నిర్భంధ అక్రమ పాలన కొనసాగుతుందని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ అన్నారు. ఉగాది పండగరోజే దొంగల్లా బుల్డోజర్లను పెట్టి పర్యావరణాన్ని ధ్వంసం చేస్తూ ఆ భూములను ప్రభుత్వమే కబ్జాకు ప్రయత్నిస్తే అడ్డుకున్న విద్యార్థులను విచక్షణా రహితంగా కొట్టి, ఆడపిల్లలని చూడకుండా ఈడ్చుకుంటూ తీసుకెళ్లడం ఇదేనా ప్రజాపాలన.? ఈ పోరాటానికి మద్దతిచ్చిన వారిని నిర్భంధించి అక్రమ అరెస్టులు చేయడం దేనికి సంకేతమని ఆయన ప్రశ్నించారు.

### సంక్షేమ పథకాలు పేద ప్రజలకు వరం

**మర్పల్లి, ఏప్రిల్ 1ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు వరమని మార్కెట్ వైస్‌చైర్మెన్ మల్లేశ్‌యాదవ్, మాజీ వైస్ చైర్మన్ రామేశ్వర్ అన్నారు. మర్పల్లిలో మంగళవారం నాడునాయకులు నాగేష్, లడ్డుగణేష్, నర్సింములు, శీనివాస్, రంగారెడ్డి, సన్నబియ్యం సరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రేస్‌ప్రభుత్వంఇచ్చినహామీలను ఎంత కష్టమైనా నెరవేర్చి తీరుతుందన్నారు. ఇప్పటికే ఉచితబస్సు, ఉచితవిద్యుత్, గ్యాస్ సబ్బిడీ, రుణమాఫి, సన్నబియ్యం, వంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని అన్నరు



రేషన్‌షాపులవద్ద మోడీ చిత్రపటాన్ని ఏర్పాటుచేస్తున్న బిజెపి నేతలు

## సన్నబియ్యం పంపిణీ మోడీ పుణ్యమే : బిజెపి

**అక్కన్నపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రేషన్ దుఖాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం ఏర్పాటు చేయడం మోడీ పుణ్యమేనని కిసన్‌మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి వీరాచారి అన్నారు. మంగళవారం మండలంలోని గౌరవెల్లి గ్రామంలోని రేషన్ దుఖాణాల వద్ద ప్రధాని మోడీ చిత్రపటాలను నాయకులతో కలసి ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్, నాయకులు స్వరూప, స్వామి, వెంకటేష్, ప్రవీణ్, విష్ణు, ప్రభాకర్ ఉన్నారు.

**పేదల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం : మహేందర్‌రెడ్డి**

పేదల సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని భారతీయ జనతా పార్టీ అక్కన్నపేట మండల అధ్యక్షులు రామంచ మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం గురించి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఇస్తున్న ఒక్క వ్యక్తికి ఆరు కిలోల బియ్యంలో కేంద్ర ప్రభుత్వం 5 కిలోలు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం ఒక కిలో మాత్రమే ఇస్తుందన్నారు. కరోనా విపత్కతర పరిస్థితిలో సైతం రేషన్‌కార్డులు ఉన్న ప్రతీ ఒక్కరికి ప్రధాని మోడీ ఉచితంగా 10 కిలోల బియ్యం పంపిణీ చేసిన విషయాన్ని మహేందర్‌రెడ్డి గుర్తు చేశారు. రేషన్ బియ్యం కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం తామే ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

**మర్కుక్, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమాన్ని మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కనకయ్యగౌడ్, ఉపాధ్యక్షుడు యాదగిరి, తిరుమల్‌రెడ్డి ప్రారంభించారు. అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు సంజీవ్, కాంగ్రెస్ నాయకులు బబ్బూరి అనిల్, యాదగిరి, బాల్‌నర్సయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలి

### -సందబోయిన ఎల్లయ్య

**గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త):** పట్టణంలోని జిల్లా ప్రభుత్వాసుపత్రిలో ఉదయం 10 గంటలైనా వైద్యులు రావడంలేదని, ఎమర్జెన్సీలో వైద్యులు, నర్సులు సరిగా పట్టించుకోవడంలేదని సిపిఐఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సందబోయిన ఎల్లయ్య అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ పేద ప్రజలు, వృద్ధులు వైద్యం కోసం ఆసుపత్రికి వస్తే ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సరైన వైద్య సేవలు అందించడంలేదన్నారు. ఉదయం 6 గంటల నుంచి 9.30 గంటల వరకు ఎమర్జెన్సీ అవసరం ఉండి వెళ్తే ఓపికి వెళ్లాలని చెప్పుండగా, సిబ్బంది ఫోన్‌లలో కాలయాపన చేస్తున్నారని, ఆసుపత్రికి వచ్చే వారికి కనీసం బిపి, పల్స్ చూడని స్థితి ఉందన్నారు. కొద్దిమంది నర్సులు కాలయాపన చేస్తూ సంబంధం లేనట్టుగా వ్యవహరిస్తూ ట్రైనింగ్ విద్యార్థులతో పని చేయించడం జరుగుతుందన్నారు. సమయపాలన పాటించని వైద్యులపై, రోగులను పట్టించుకోని నర్సులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రంగారెడ్డి ఉన్నారు.

## ఆత్మ కమిటీ చైర్మన్‌ను సన్మానించిన అజీజ్



ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డిని సన్మానిస్తున్న అజీజ్

**గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 1 (ప్రభాతవార్త):** సిఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం సివిల్ సప్లై శాఖ గజ్వేల్‌లో అమలుపర్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డిని గజ్వేల్ డివిజన్ రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు అజీజ్ శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, బుచ్చిరెడ్డి, రాజలింగంగౌడ్, గౌరి శంకర్, బర్కత్‌అలీ, మర్యాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి నిప్పంటించిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**నిజాంపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** నిజాంపేట మండల కేంద్రంగా మంగళవారం దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్వాల్ జిల్లాలోని కేటిదొడ్డి మండలం ఇర్కిచెడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు దళితులు బహుజనులు కలిసి విగ్రహం ఏర్పాటు ప్రయత్నంలో అదే గ్రామానికి చెందిన మరో వర్గం వారు విగ్రహం పెట్టొద్దని దాని వల్ల మాకు ఇబ్బంది అవుతుందని ఘర్షణకు దిగారు. కొంతమంది దుండగులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంపై పెట్రోల్‌పోసి నిప్పు అంటించడంతో ఆర్పే క్రమంలో విగ్రహంతో పాటు ఎస్ఐకి నిప్పు అంటుకుంది. అంబేద్కర్‌విగ్రహాన్ని తగలబెట్టడం దురదృష్టకరమని దళిత ప్రజా సంఘాలు మండిపడ్డాయి. ఇలాంటి సంఘటనలు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని, దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాసి సంజీవ్, ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు గరుగుల శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ కొమ్మాట బాబు, మాలమహానాడు మండల ఉపాధ్యక్షుడు బండారి ఎల్లం, ఎమ్మార్పీ ఎస్ టీఎస్ మండల అధ్యక్షుడు జనగామ స్వామి, దొక్కా రామస్వామి, కాకి బాలరాజ్, బ్యాగరి రాజు, గుడ్ల బాబు, కొమ్మాట ఎల్లం పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న దళిత ప్రజా సంఘాల నాయకులు

# కాంగ్రెస్ పాలనలోనే సంక్షేమ పథకాలు



మనూర్‌లో సన్నబియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

## మనూర్‌లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

**మనూర్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో మంగళవారం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయిన సన్న బియ్యం పంపిణీని తెలంగాణలో పంపిణి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ అంబాదాస్ రాజేశ్వర్, తహసీల్దార్ వెంకటస్వామి, నాగల్‌గిద్ద ఎంపిడిఓ మహేశ్వరరావు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంపల సిద్దారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవచారి జోషి,, బ్రహ్మానందరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సాయిలు, మోహన్‌రెడ్డి, డీలర్ సంజీవ్, అశోక్‌రావు, ఆకాష్‌రావు, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**చక్రియాల్‌లో...**



చక్రియాల్‌లో సన్న బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న నత్తి దశరథ్

**చౌటకూరు, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చక్రియాల్‌లో మంగళవారం సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆత్మకమిటి చైర్మన్ మల్లారెడ్డి,గ్రామ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు రాజశేఖర్, మాజీ సర్పంచ్ క్రిష్ణ, ఆలయ కమిటి చైర్మన్ లక్ష్మణ్, డైరెక్టర్‌లు, పంచాయితీ కార్యదర్శి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

**జహీరాబాద్‌లో...**

**జహీరాబాద్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 6కిలోల చొప్పున సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని రాష్ట్ర సెట్విన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని నిముసా నగర్ కాలనీలో సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్ రవీందర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింలు, మండల అధ్యక్షులు పి నరసింహారెడ్డి, ఎస్‌సి సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ భీమయ్య, మాజీ వైస్ ఎంపిపి వి.రాములు, నాయకులు జమిలాలోద్దిన్, శుక్లవర్ధన్‌రెడ్డి, సుభాష్ రెడ్డి, అక్బర్, మల్లారెడ్డి, గుండారెడ్డి, ఖాసీంపూర్ మాజీ ఎంపిటిసి రాజు, ఇమామ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

**మునిపల్లిలో...**



మునిపల్లిలో సన్నబియ్యం పంపిణిని ప్రారంభిస్తున్న సుధాకర్‌రెడ్డి

**మునిపల్లి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్‌కుమార్,మండలంలోని అల్లాపూర్‌లో కాంగ్రెస్ నాయకులు కొల్కూరి శంకరయ్యలు మంగళవారం సన్న బియ్యం పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పేదలకు సైతం మంచి ఆహారం అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సన్నబియ్యం పంపిణికి శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో నాయకులు గడిల సగమేశ్వర్, మొగులయ్య, మహిళలుర గ్రామస్థులు పాల్గొన్నారు.

**గుమ్మడిదలలో...**



సన్న బియ్యం పంపిణీ చేస్తున్న పుట్ట నర్సింగరావు

**గుమ్మడిదల, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెల్ల రేషన్‌కార్డుదారులు ప్రతిఒక్కరికీ సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే సాధ్యమైందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఓ రేషన్ షాప్‌లో సన్న బియ్యాన్ని తెల్లరేషన్ కార్డుదాలకు ఆయన అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రం సన్నబియ్యం సరఫరా చేయడం లేదని, కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే అందిస్తూ పేద కుటుంబాల్లో ఆనందాన్ని నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మద్దుల పెంటారెడ్డి, మహిపాల్ రెడ్డి, బాలరాజ్, మల్లారెడ్డి, చంద్రారెడ్డి, శ్రావణ్ రెడ్డి, రాము, ప్రదీప్ రెడ్డి, సందీప్ రెడ్డి, శ్రీకాంత్, హజార్ సందీప్, సంతోష్ రెడ్డి, రేషన్ డీలర్లు లింగారెడ్డి, వెంకటేశ, రాజు, సుక్కయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**హత్నూర మండలంలో...**

**హత్నూర, ఏప్రిల్ 1, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం హత్నూర మండలంలో మంగళవారం ప్రారంభమైంది. హత్నూరాలోని రేషన్ షాపులలో హత్నూర తాసిల్దార్ పర్వీన్ షేక్ హాజరై సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు దీనితోపాటు హత్నూర మండలంలోని వివిధ గ్రామాలలో సన్న బియ్యం కార్యక్రమాన్ని ఆయా గ్రామాల డీలర్లు లాంఛనంగా ప్రారంభించారు.. మండలం పరిధిలోని నవాపేట గ్రామంలో జరిగిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మాజీ సర్పంచులు అన్వర్ హుస్సేన్, వెంకటాపురం మల్లేశం, సిహెచ్ కిష్టయ్య,, డీలర్ జహీరుద్దీన్, నాయకులు ఆంజనేయులు రామచందర్ ఎర్రోళ్ల గంగయ్య,రంగంపేట హరిబాబు, జనార్ధన్, మల్లేశం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**కంది, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పాలనలోనే అన్నివర్గాల ప్రజలు సంక్షేమ పథకాలు అందుకుంటున్నారని టిజి ఐఐసి చైర్మన తూర్పు నిర్మల జయప్రకాష్‌రెడ్డి(జగ్గారెడ్డి) అన్నారు. మంగళవారం కందిలో సన్నబియ్యం పంపినీ కార్యక్రమాన్ని నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భగా ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ చేసిన హామీలను నిలబెట్టుకుంటుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ మల్లయ్య, ఆర్ఐ రంగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్, నియోజకవర్గ ఇన్‌చార్జి చీరియాల అంజనేయులు, బ్లాక్ అధ్యక్షుడు రఘుగౌడ్, బేగంపేట్ మాజీ ఉప సర్పంచ్ కుమార్, చిన్నసాయి, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

**ఆరూర్‌లో సన్నబియ్యం పంపిణీ...**

మండల పరిధిలోని ఆరూర్ గ్రామంలో మంగళవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని టిజి ఐఐసి చైర్మన్ తూర్పు నిర్మలజయప్రకాశ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల హామీలను అమలుచేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దక్కుతుందన్నారు.

కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, తహసీల్దార్ సరస్వతి, ఉప తహసీల్దార్ వీరేశం, మార్కెట్ కమిటి చైర్మన్ సడాకుల కుమార్, మండల అధ్యక్షులు సిద్దన్న, తాజా మాజీ సర్పంచ్ మధు తదితరులు పాల్గొన్నారు.

**ఇస్రితాబాద్‌లో...**

**సదాశివపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఇస్రీతాబాద్‌లో రేషన్ వినియోగదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం టిజిఐఐసి చైర్మన్ తూర్పు నిర్మలజయప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రామ్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సిద్దన్న పాటిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్, పార్టీ ఇస్రితాబాద్ అధ్యక్షుడు కట్టెగోస్ శ్రీనివాస్, సయ్యద్ హాజీ బలరాం, శ్రీనివాస్, సయ్యద్‌రసూల్, అబ్దుల్ రఫీ, రాజ్‌కుమార్, డప్పు రేణుక, కె సునీల్, ఒగ్గు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**సన్నబియ్యం పంపిణీలో టిజి ఐఐసి చైర్మన నిర్మలరెడ్డి**



ఇస్రీతాబాద్‌లో సన్నబియ్యం పంపినీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న టిజి ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డా. సంజీవ్‌రెడ్డి

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే డా. సంజీవ్‌రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణఖేడ్ మంగళ్‌పేటలో రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డి మాట్లాడుతూ ఇచ్చినా మాటప్రకారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ఎంత కష్టమైనా పేద ప్రజల కోసం ప్రతి పథకాన్ని అమలు చేసేందుకు కాంగ్రెస్‌పార్టీ సిద్ధంగా ఉందన్నారు. అలాగే నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని బైపాస్ రోడ్డులో నాలుగవ వార్డులో టియుఎఫ్‌ఐడిసి నిధుల ద్వారా రూ. 40 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజీవ రెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, మాజీ వైస్ చైర్మన్ శంకర్‌సేట్, నర్సింలు, హనుమాన్లు, రమేష్‌చౌహన్, వినోద్ పాటిల్, కట్టకింద సంజీవరెడ్డి, శివకాంత్, సంగమేశ్వర్‌పాటిల్, అధికారులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ ప్రొఫెసర్ మహేంద్రుల గణపతి పదవీ విరమణ



అసిస్టెంట్ ప్రొఫెసర్ మహేంద్రుల గణపతిని శాలువాతో సన్మానిస్తున్న దృశ్యం

**మెదక్ అర్బన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా పనిచేసిన మహేంద్రుల గణపతి మంగళవారం పదవీ విరమణ చేశారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన సభలో ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ మాట్లాడుతూ తన సుదీర్ఘ అనుభవంలో కళాశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని ప్రశంసించారు. మహేంద్రుల గణపతి మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు పైగా ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దడానికి కృషి చేశానన్నారు. సన్మాన సభలో అధ్యాపకులు డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ తిరుమల్ రెడ్డి, డాక్టర్ శరత్ రెడ్డి, డాక్టర్ నాగేందర్ రావు, డాక్టర్ శ్రీలత, డాక్టర్ వామనమూర్తి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ రాజాగౌడ్, సూపరింటెండెంట్ మల్లికార్జున్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరుని సన్నిధిలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని హనుమంతరావుపేటలో వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి బుధవారం వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. విశ్వావసు సంవత్సర ప్రారంభం సందర్భంగా రైతులు, ప్రజలు ఆర్థిక అభివృద్ధితో, సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఇటీవల నవోదయ ఎంట్రన్స్‌లో మంచి ర్యాంకు సాధించి సీటు పొందిన బేగరి శివచంద్‌ను ఎమ్మెల్యే సంజీవ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు.



విద్యార్థి శివచంద్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే సంజీవ రెడ్డి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

## నిరాధార ఆరోపణలు మానుకోండి

**నారాయణఖేడ్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** నిరాధార ఆరోపణలు మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని కల్హేర్ కాంగ్రెస్‌నాయకులు హెచ్చరించారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం హరిసింగ్ అనే బీఆర్ఎస్ కార్యకర్త హత్యకు గురయిన విషయం విధితమే, అయితే ఈ హత్యను కాంగ్రెస్ పార్టి వారు చేయించినట్లు రాజకీయ లబ్ది కోసం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టి వారిపై నిరాధార ఆరోపణలు చేశారని, చివరకు పోలీసుల దర్యాప్తులో భూపాల్ రెడ్డి అనుచరుని బావను దోషిగా తేల్చారన్నారు. మాజీ ఎమ్మెల్యే శవ రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. అదేవిధంగా ఇతర పార్టీలపై బురద జల్లి రాజకీయ పబ్బం గడుపుకోవడం మానుకోవాలన్నారు. ఏదైనా మాట్లాడేముందు నిజాలు తెలుసుకొని మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి. పోచయ్య, జిల్లా నాయకులు జి. దేవదాస్, మహిపాల్ రెడ్డి, ఫయ్యూమ్, నాగేందర్, పోచయ్య, సాయిలు, సత్యా గౌడ్, బాలయ్య, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.


## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**నారాయణఖేడ్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ మాజీ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆదేశాలతో సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుమ్మరి పరమేశ్. పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ మున్సిపాలిటీకి చెందిన ఎర్నెల్లి శారదకు ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 60 వేల రూపాయల చెక్కును మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆదేశాలతో తుర్కపల్లి తాజా మాజీ సర్పంచి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుమ్మరి పరమేశ్ వారి ఇంటికి వెళ్లి అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా శారద రాజేందర్ మాట్లాడుతూ మాజీ శాసన సభ్యులు భూపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

### -బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్‌గౌడ్

**మెదక్ అర్బన్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** అటల్ బిహారీ వాజ్‌పేయు శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 3 నుంచి 27వ తేదీ వరకు అటల్ బిహారీ వాజ్‌పేయు శత జయంతి ఉత్సవాలు జరిపించాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు. ఏప్రిల్ 3వ తేదీన వాజ్‌పేయు శత జయంతి ఉత్సవాలు,ఎగ్జిబిషన్, 6న రాష్ట్ర బిజెపి అవతరణ దినోత్సవం, ఈ సందర్భంగా ప్రతి బూత్‌స్థాయి అధ్యక్షులు, మండల స్థాయి నాయకులు, జిలా స్థాయి నాయకులు ప్రతి ఒక్కరూ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. 8, 9వ తేదీలలో మండల కేంద్రాలలో, జిల్లా కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. 10, 12వ తేదీలలో గావ్ ఛలో, బస్తి ఛలో అనే కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య నాయకులు గ్రామాలకు వెళ్ళి గ్రామంలో నరేంద్ర మోడీ చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించే కార్యక్రమం చేపట్టాలన్నారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, ఎంఎల్ఎన్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కాశీనాథ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సతీష్ పటేల్, జిల్లా కన్వీనర్ సుభాష్‌గౌడ్, సంతోష్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మధు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్ ,వెలుముల సిద్ధిరములు, రంజిత్ రెడ్డి, నారాయణరెడ్డి, శంకర్, సంఘసాని రాజు, రాంరెడ్డి, నవీన్, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మల్లేష్‌గౌడ్



జ్వాలాముఖి ఆలయాన్ని దర్శించుకుంటున్న మాజీఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## జ్వాలాముఖి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

**కంగ్టి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎడ్లరేగడి తండాలోని జ్వాలాముఖి ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యేను ఆలయ కమిటి బాధ్యులు సాదరంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యేతో పాటు మాజీ జడ్పీటిసి సభ్యులు ఆంజనేయులు సేట్, మాజీ సర్పంచ్ బలరాం,ప్రకాష్, సాయిలు, రాజేందర్, మాజీ ఎంపిటిసి సభ్యులు అంబాజీరావు, నాయకులు సాయగౌడ్, సంగప్ప, రైల నాయక్, భీమ్‌సింగ్, శంకర్, అంత్య నాయక్, బన్సీలాల్ తదితరులు ఉన్నారు.

## బసవేశ్వర విగ్రహావిష్కరణ కరపత్రం ఆవిష్కరణ



బసవేశ్వర విగ్రహావిష్కరణ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

**సదాశివపేట, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** కశెట్టి విశ్వనాథం దంపతుల జ్ఞాపకార్థం కుమారులు కశెట్టి రమేష్,రాజు దంపతులచే పట్టణంలోని కశెట్టి వెంచర్‌లో ఏర్పాటుచేసిన మహాత్మా బసవేశ్వర విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని పురస్కరించుకుని మంగళవారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు గందిగే రాజు, కార్యనిర్వాహక అధ్యక్షుడు అన్మిశెట్టి జయప్రకాశ్, ప్రధాన కార్యదర్శి సిద్దికేర్ వినోద్, కోశాధికారి అమరాధి రాచన్న, జిల్లా ఉపాధ్యక్షులు వీర మహేందర్, సమాజ సభ్యులు రాచప్ప, రమేష్, రవి, సురేష్, శేఖర్, సతీష్, రేవణప్ప, సోమశేఖర్, షాబాద్ వీరన్న, విశ్వనాథ్, ప్రవీణ్, లోకేష్, మల్లేశం, వీరు, వైద్యనాథ్, నర్సింలు, నాగు, మహిళా సభ్యులు అన్నపూర్ణ, కవిత, శశికళ, శిరీష, పల్లవి, సంధ్యా, రమా, స్వాతి, సావిత్రి నర్మదా, లలిత తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అందుబాటులో 108 వాహనం

**కంగ్టి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** మండలంలోని పేదలకు, అత్యవసరమైన వారికి 108 సేవలు అందుబాటులో ఉన్నాయని, సద్వినియోగం చేసుకోవాలని 108 సిబ్బంది సన్‌శెట్టి శ్రీనివాస్, వసంత్, పండరి పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 2న ఇఎంటి దినోత్సవాన్ని జరుపుకంటూ వస్తున్నామన్నారు.మండలంలో 2005లో ప్రారంభించిన 108 వాహన సేవలు నితంతరం సేవలు అందిస్తు వస్తున్నామన్నారు. అత్యవసర సమయాల్లో వాహనంలోనే ప్రథమ చికిత్సలు చేస్తూ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్సలు అందిస్తూ అందరి మన్ననలు అందుకుంటున్నామన్నారు. ఏడాదిలో 1500 వందల మంది వరకు అత్యవసర సేవలు అందుకుంటున్నారన్నారు. మారుమాల గ్రామాలకు, రోడ్డు సౌకర్యం సక్రమంగా లేని గ్రామాలు, తండాలకు సైతం 108 సేవలు అందిస్తున్నామన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నాగల్‌గిద్ద, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మావినెల్లి గ్రామంలోని చెన్నబసవ ఆలయాన్ని మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి దర్శించుకున్నారు. ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ బాధ్యులు సాదరంగా స్వాగతం పలకగా అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉన్న శివానంద శివచారి మహారాజ్‌చే ఎమ్మెల్యే ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తన వంతు కృషి సల్పుతానన్నారు.

**ఎనక్‌పల్లిలో సన్నబియ్యం పంపిణీ**

మండల పరిధిలోని ఎనక్‌పల్లిలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రారంభించారు. ఎన్నికల సందర్బంగా చేసిన ప్రతి హామిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో పౌరసరఫర శాఖ మేనేజర్ అంబాదాస్ రాజేశ్వర్, ఇంచార్జి తహసీల్దార్ శివకృష్ణ, సొసైటీ వైస్ చైర్మన్ అంజిరెడ్డి, డీలర్ విఠల్, నాయకులు పండరిరెడ్డి, వినోద్ పాటిల్, బసవరాజ్, మనోహర్ పాటిల్, పండరినాథ్‌రావు పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## మంగళపేటలోలో కుస్తీమే సవాల్..



కుస్తీ పడుతున్న పహల్వాన్‌లు

**నారాయణఖేడ్, ఏప్రిల్ 1 ప్రభాతవార్త:** ఉగాది ఉత్సవాలో భాగంగా మూడోరోజైన బుధవారం మంగళపేటలో దుర్గాభవాని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి అలంకరించారు.అనంతరం నిర్వాహకులు అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. తర్వాత ఆలయ ప్రాంగణంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. ఈ కుస్తీ పోటీలో కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతోపాటు అనేక ప్రాంతాల నుంచి పైల్వాన్లు వచ్చి కుస్తీ పోటీల్లో పాల్గొని అలరించారు. కుస్తీ పోటీలో విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు డిఎస్. వీరన్న పటేల్, దారం మహేష్ సెట్, రాజప్ప పటేల్, శశికాంత్, ఉప్పరి రాములు, ప్రభురాజ్, ఈప్పలి బాలయ్య, రాములు, లంబదాస్, రవి, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటిని అందించడం అభినందనీయం

**సంగారెడ్డి మున్సిపాలిటీ ఏప్రిల్ 1,ప్రభాతవార్త :** వాసవి మా ఇల్లు సంస్థద్వారా వేసవిలోపాటు రెండు ట్యాంకర్ల ద్వారా ప్రజలకు 100 రోజుల పాటు ఉచితంగా త్రాగునీటిని అందించడం అభినందనీయమని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వరశర్మ సిద్ధాంతి అన్నారు. వాసవి మా ఇల్లు సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన రెండు తాగునీటి ట్యాంకర్లను ఫసల్వాదిలోని ఆశ్రమంలో మంగళవారం పూజలు చేసి ప్రారంభించారు. సంస్థ సేవలను గుర్తు చేశారు. వ్యవస్థాపకులు తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ వాసవి మా ఇల్లు ద్వారా 18 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలను చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డా శ్రీధర్, రాజు, పుల్లూరి ప్రకాష్, ఆమేటి మహేందర్, జూలకంటి బుచ్చిలింగం, మ్యాడం రాధకిషన్, నామా భాస్కర్, కొత్త రవీందర్, అనుముల సంతోష్, చంద్రిక కరుణాకర్,సరాఫ్ భూకుమార్, మిరియాల పీతాంబర్, ఏం. గోపాల్‌రెడ్డి, గుండ్లపల్లి నరేష్ కుమార్, సుధాకర్,గంగేరి శ్రీహరి, పాల్గొన్నారు.



ట్యాంకర్లను ప్రారంభిస్తున్న దృశ్యం

# నేటి నుంచి జోగిపేటలో జోగినాథ స్వామి జాతర

**జోగిపేట ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** పట్టణంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే జోగినాథస్వామి జాతర ఉత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. జాతరకోసం అవసరమైన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేశారు. పది రోజులపాటు పలు కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇందులో రథోత్సవం, లంకాదహనం కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిఏటా నిర్వహించే జాతరకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీ సంఖ్యలో జనం తరలివస్తారు. గరుడ స్నానంతో ఆరంభమయ్యే జాతర ఉత్సవాలు పదిరోజుల నాటికి రుద్రాభిషేకంతో ముగుస్తాయి. ఇప్పటికే రథాన్ని గౌనిచౌరస్తా వద్ద ఉంచారు. జాతరకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్, పోలీస్, రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారులు అన్నిఏర్పాట్లు చేశారు. అలాగే జోగినాథ స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు తగిన తాగునీటి వసతి సమకూర్చారు. ఇకపోతే జోగినాథ స్వామి రథం జిల్లాలోనే అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. ముప్పై టన్నుల ఇనుముతో, యాభై అడుగుల ఎత్తుతో ఐదు అంతస్థులుగా దీనిని నిర్మించారు. మొదటి అంతస్థులో నంది, రెండో అంతస్థులో గణపతి, మూడో అంతస్థులో దివ్య సుందరీమణులు, నాలుగో అంతస్థులో నాగాలంకార శివలింగం, ఐదో అంతస్థులో దుర్గామాత విగ్రహాలను పంచలోహాలతో ఏర్పాటుచేశారు.అయతే గతంలో నిలిచిపోయిన జాతరను పందొమ్మిది సంవత్సరాల నుంచి పునః ప్రారంభించారు. ఇందుకోసం పట్టణానికి చెందిన వ్యాపారవాణిజ్య వర్గాలవారు అన్నిరకాలుగా తమవంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. జాతరకోసం ఆలయకమిటి ఆధ్వర్యంలో ఏర్పాట్లు ఘణంగా ,చేశారు.





విద్యుత్ కాంతులలో వెలిగిపోతున్న జోగినాథ స్వామి రథం, స్వయంభువుగా వెలసిన జోడులింగాలు